దౌర్భాగ్యం!

'అబ్బ... ఎంత చక్కటి టైటిల్ పెట్టిందీ?' అనుకున్నాడు చిరంజీవి ఆ గేయాన్ని ఆసాంతం చదివాక మరోసారి టైటిల్ కేసి చూస్తూ.

సులేఖ!


'అబ్బ... ఎంత అందమైన పేరు?!' అనుకున్నాడు చిరంజీవి ఆ గేయ్రితి (గేయం రాసిన జవ్వని) పేరు మీద కుడిచేతి చూపుడు వేల్తో రాస్తూ. రాయటం అంటే ఇక్కడ ఏదో రాయటం అని కాదు. జస్ట్ రుద్దటం అన్నమాట.

సదరు రుద్దటం అయ్యాక కాసేపు ఆ గేయ్రితి ఫొటో కేసి తదేకదీక్షగా చూశాడు చిరంజీవి.

అబ్బ... ఎంతందం మెంతందమనైతే అనుకోలేదు గాని మొత్తానికామె అందంగానే కనిపించింది అతగాడి కళ్ళకి.

'రోజా' మంత్లీలో కవితల పేజీలో ప్రచురించబడిన గేయమది.

ఆడదాని జూడ నర్థంబు జూడ బ్రహ్మకైన బుట్టురిమ్మతెగులు...



గేయ్రితి ఫొటో క్రింద ఆమె చిరునామా కూడా ఉండటంతో శతమర్కట సమానుడైన చిరంజీవి మనసులో చటుక్కున ఓ అమోఘమైన ఆలోచన పుట్టింది.

అఫ్‌కోర్స్... అది నిజంగా అమోఘమైనదేం కాకపోవచ్చు గాని, అతగాడికి మాత్రం అలాగే అనిపించింది.

అంతే మరి! కాకిపిల్ల కాకికి ముద్దు. ఎవరి ఆలోచన వారికి ముద్దు.

ఇంతకీ అదేవిటయ్యా అంటే...

సులేఖ నామధేయురాలైన సదరు గేయ్రితితో కలం స్నేహం చేసినచో ఎట్లుండవోపు? అన్న గులానందం.

ఆర్డినరీ గులకైతే జాలిమ్‌లోషన్ లాంటి రెమెడీలుంటాయి గాని... మనసులో ఉద్భవించే ఇలాంటి గులానందాలకి ఉండవు కదా?

సో... పరి పరి విధాల ఆలోచించిన మీదట యమర్జంటుగా ఆమెతో కలం స్నేహం చేసేయడానికే నిశ్చయించుకున్నాడు చిరంజీవి.

ఇహ అడ్డేముందీ? వెంటనే ఓ కాగితమూ, కలమూ చేపట్టేసి చుట్టేశాడు శ్రీకారం చిరంజీవి ఆమెతో కలం స్నేహానికి.

"కుమారి సులేఖ గార్కి!

'రోజా'లో ప్రచురింతమైన మీ 'దౌర్భాగ్యం' కవిత నా గుండెను కొల్లగొట్టేసింది. పర్యవసానంగా నా గుండె ఉండాల్సిన స్థానంలో ఇపుడు డొల్ల మాత్రమే మిగిలిందంటే నమ్మండీ...

చాలా అద్భుతమైన కవిత (లేదా గేయం) రాశారు మీరు. కంగ్రాట్స్.

పోతే మీ దౌర్భాగ్యాన్ని పఠించిన వాణ్ణి కావడంచేత మీ భావాలెలాంటివో గ్రహించగలిగాన్నేను. ఫెంటాస్టిక్! మీవీ నావీ ఇంచుమించు ఒకటే భావాలనిపించింది.

దాంతో భావ సారూప్యత గలిగిన మనిద్దరి మధ్యా స్నేహం ఏర్పడితే ఎలా ఉంటుందీ అన్న ఆలోచన పుట్టి మీకీ లేఖ రాస్తున్నాను.

పేరులోనే లేఖను ఇముడ్చుకున్న మీకు ఈ లేఖకుడి ఆంతర్యం అర్థమయ్యిందనుకుంటాను.


మరేం లేదు... మీకు అభ్యంతరం లేకపోతే నాతో కలంస్నేహం చెయ్యాల్సిందిగా ప్రార్థన. నాపేరు చిరంజీవి. ఇంకా బ్రహ్మచారిని. ఉద్యోగం ఫలానా... చిరునామా ఫలానా..."

"...ఇలా సాగిందతగాడి చోలి లేఖారాజం.

లేఖారాజం పోస్ట్‌చేయబడిన మూడోరోజు నుండి మహా ఆతృతగా ఎదురుచూడటం ప్రారంభించాడు రిప్లయ్ కోసం.

తన లేఖ ఆమె కందిందో లేదో? అందినా రిప్లయ్ ఇస్తుందో లేదో? ఒకవేళ "రోజా" లో ఆమె చిరునామాని చూసి తనలాగే ఆమెకు బోలెడంత మంది ఉత్తరాలు రాసేశారేమో? ఒకవేళ అవి గనక వేల సంఖ్యలో ఉంటే ఆమె లాటరీ పద్ధతిలో అయిదారుగుర్ని ఎంపిక చేసి వారికి మాత్రమే రిప్లయ్

# 'హ్రాత్



లేరు. ఉన్నదంతా పరిచయస్థులు మాత్రమే!

స్నేహదాహంతో అలమటించి పోతున్న ఈ సులేఖ మీరు స్నేహతీర్థం పోస్తారంటే

వివిధ పత్రికల్లోని కలంస్నేహం పేజీల్లోని అన్ని ఆడ చిరునామాలకూ ఉత్తరాలు రాసినా... అందేఒక్కటీ సఫలితాన్నివ్వలేదు. అనగా ఏ ఒక్క ఆడకలమూ అతనికి రిప్లయ్ ఇచ్చినపాపాన పోలేదన్నమాట!

అలాంటి దిప్పుడీ సులేఖ ఎంతో స్నేహార్తితో ఇంతిదిగా రిప్లయ్ ఇచ్చేసరికి అతగాడిలో చెప్పలేనంత ఆనందం కలిగేసింది. ఆ ఆనందంలో 'జగమే మారినదీ

ఇస్తుందేమో? అదే జరిగితే ఆ లాటరీలో తన పేరు వస్తుందో రాదో?

...ఇలా సవాలక్ష సందేహాలతో అతగాడు ఆ రోజులు ఉక్కిరి బిక్కిరై పోయాక... ఏదో వాడు ఎడారిలో తొలకరి జల్లులా అతగాడి కరకమలాల నలంకరించిందామె రిప్లయ్.

'అబ్బ! ఎంత అందమైన దస్తూరీ?' అనుకుంటూ అక్షరాల్ని ముద్దు పెట్టుకున్నాడు చిరంజీవి, ఇంకా సెక్స్ బ్రోలికి పోక ముందే.

"మిత్రులు చిరంజీవి గార్కి,

మీ లేఖ ఈ సులేఖను చేరి ప్రతి లేఖకు ప్రేరేపించింది అంటే నేను మీతో స్నేహానికి అంగీకరిస్తున్నానని వేరే చెప్పనవసరం లేదు కదా?

నాతో స్నేహానికై మీరు చూపుతున్న ఆసక్తికి నేను సర్వదా కృతజ్ఞురాల్ని. ఎందుకంటే నాకింత వరకూ నిజమైన స్నేహితులంటూ ఎవ్వరూ

సులేఖ

ఎంతయినా గేయ్రతి గేయ్రతే అనుకుంటూ ఆ ఉత్తరాన్ని ముద్దాడేడు చిరంజీవి దాన్ని చదవటం పూర్తి చేశాక.

చిరంజీవికి కలంస్నేహం కొత్తేం కాకపోయినా ఆడ కలంతో స్నేహం మాత్రం ఇదే మొదటిసారి.

ఆడ కలాలతో స్నేహం కాదంటుందా? నెవ్వర్...

తరముగా ఉత్తరాలు రాస్తుండండి.

మన స్నేహం మూడు కార్డులూ ఆరు కవర్లుగా వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ...

మీ నేస్తం

చెయ్యాలని గతంలో అతనెన్నో ప్రయత్నాలు చేసినా... అంటే

మధురముగా ఈవేళ...' అంటూ ఓ కూనిరాగం కూడా తీసేశాడ ప్రయత్నంగా.

కూనిరాగమేం ఖర్మ, ఏకంగా గళమెత్తి బిగ్గరగానే పాడుండేవాడు. కానీ హౌస్ ఓనర్ పెంకులెగరగొడ్తే ఊరుకోదు కాబట్టి పాళ్ళేదంతే!

కూనిరాగం అయ్యాక అతగాడు చేసిన మొదటి పని... దౌర్భాగ్యం పట్టిన రోజా... సారీ 'దౌర్భాగ్యం' పడ్డ "రోజా" మంత్లీని అందుకుని అందులోని సులేఖ ఫొటోకేసి గంటంబావు తదేక దీక్షగా చూడటం.

ఈసారి ఎక్కువసేపు చూడటం వల్ల కాబోలు మునుపటి కన్నా ఇప్పుడు మరింత అందంగా

See page 72

యం.ఐ.కిషన్

అక్కడే నేర్చింది. పార్వతి ద్వారానే విషయాలన్నీ తెలిసేవి.

మర్యాదకోసమో మరేమో రాధ రాజా ముందుకొచ్చి మాట్లాడేది కాదు. భర్త రైల్వేలో టిక్కెట్ కలెక్టరు. ఆగ్రా దగ్గర 1974లో జరిగిన రైలు ప్రమాదంలో చనిపోయాడు. రాధ గుడివాడ తల్లిదండ్రుల దగ్గరకొచ్చి రెండేళ్ళయింది. శ్రీనివాసటాకీసు దగ్గర వాళ్ళ ఇల్లు.

రాజా అదే ఊరిలో మెడికల్ షాపు పెట్టుకొని, జాగ్రత్తగా సంపాదించుకొని నాలుగు సంవత్సరముల క్రితం కలక్టరాఫీసు వెనుక పేట మీద వీర రాఘవపురంలో ఒక పాత ఇల్లు కొనుక్కొని అంచెలంచెలుగా రిపెయిర్ చేయించి ఈ మధ్యే కాస్త స్థిరపడ్డాడు.

ఆనాడు మధ్యాహ్నం భోజనాల తరువాత పార్వతి పిల్లలతో బట్టలు కొనుక్కోవటానికి ప్రక్కింటావిడతో బజారుకెళ్ళింది. ఇంట్లో మరెవ్వరూ లేరు. 'అక్కేది'' అంటూ రాధ డ్రాయింగు రూమ్‌లోకి వచ్చింది'

బజారుకెళ్ళింది. వచ్చేస్తుంది కూర్చో.

చెబుతుండగానే, ఎదురుగా సోఫాలో కూర్చొని వార పత్రిక తిరగేస్తోంది.

'ఎలా ఉన్నావు రాధా?' ఇంతవరకు అంతగా మాట్లాడింది లేదు తనతో.

'ఏం చెప్పను బావా! ఏం



దశమ గ్రహం

''అరే! లెటర్ తీసుకోకుండానే అలా వణికి పోతున్నావేంటి'' అని పోస్ట్‌మాన్.

''ఏం లేదయ్యా మా దగ్గర్నుంచే మోవని''

మల్లిపూడి నాగేశ్వరరావు, కుమారదేవం

## ○సంజయ్ జాతకం○



సంజయ్ దత్, రిచాని చేసుకునే ముందు జాతకాలు చూపిస్తే, జ్యోతిష్కుడు ఇద్దరి జాతకాలు కలవ్వని చెప్పినా ఆమెనే చేసుకున్నాడు. ఇప్పుడేమయిందీ, ఇద్దరూ విడిపోయారు.

మళ్ళీ సంజయ్ అరెస్ట్‌కి ముందు మాధురీజాతకం, తన జాతకం తెచ్చి నాకు చూపిస్తే ఇదికూడా కలవలేదు. అదే చెప్తే నన్నో 'కుళ్ళుబోతోణ్ణి' చూసినట్టు చూసి వెళ్ళిపోయాడు. ఇప్పుడేమయిందీ... మాధురీ సంజయ్ 'ప్రేమ' మీద నడుస్తూ వెళ్ళిపోయింది'' అని అంటున్నాడు సునీల్‌దత్ ఆస్థాన జ్యోతిష్కుడు.

చేయను నేను' దుఃఖం ఆపుకోలేక పోయింది రాధ. వాళ్ళ కుటుంబాలలో ఆడది మళ్ళీ పెళ్ళి చేసుకోవటం లేదు.

ఓదార్పుగా దగ్గరకెళ్ళి తల నిమురుతూ అప్రయత్నంగా ''నేనంటే ఇష్టమా'' రాజు అడిగాడు. అవునంటూ తలూపి బావని గట్టిగా కౌగిలించుకుంది. విడదీయలేని బంధమేదో అన్నట్లు వాళ్ళ శరీరాలు ఏకమైనాయి.

'నీవంటే నీ అక్కకి అపరిమితమైన ప్రేమవాత్సల్యం. నీ అక్కని ఒప్పించే బాధ్యత నాది. నిమ్ము రెండో భార్యగా చేసుకొంటాను! నీ బాధ్యతలు నావి.'' భరోసా ఇచ్చాడు రాజు.

''అక్క ఒప్పుకొంటుందా? నీదే భారం బావా''

''సమయం చూసి నెమ్మదిగా చెపుతాను! నీవేమీ గాబరా పడకు. నీవుమాత్రం ధైర్యంగా ఉండాలి సుమా!''

పూర్తి విశ్వాసంతో బావ ఒడిలో ఒదిగి పోయింది రాధ.

''ఒకసారి చెపితే పార్వతి ఒప్పుకోలేదు. నెమ్మదిగా ఈ విషయాన్ని చెప్పి ఒప్పించాలి. నామాట ఏనాడు కాదనదు. నాభార్య.'' ఈ నమ్మకం రాజుకుంది.

తన చెల్లెలితో తన భర్త ఇంత వరకు లేని చనువును గ్రహిస్తూనే ఉంది పార్వతి. ఈ విషయాలలో ఆడవాళ్ళు చాలా ఆరితేరిన వాళ్ళు.

రోజు రోజుకి వారిద్దరి మధ్య గొడవ పెరుగుతూనే ఉంది.

ఒకనాడు ''అవును. నాకూ, రాధకి శారీరక సంబంధం ఉంది. అది నీ తోబుట్టువు. దాన్ని నీవు కాపాడాలి. దాని బ్రతుకు కూడా నాతోనే. మీ ఇద్దర్నీ నా రెండు కళ్ళుగా చూసుకొంటాను'' ఎంతో ప్రాధేయ పడ్డాడు రాజు.

''నేను నీతో పదేళ్ళు కాపురం చేశాను. నీపిల్లల్ని కన్నాను. మనసా వాచా కర్మణా నిన్నే నమ్ముకున్నాను. నాకు సవతిని తెచ్చే అధికారం నీకెక్కడిది?''

''అది నీ చెల్లెలు. అనవసరంగా దాని బ్రతుకు బజారుపాలు చేయకు.''

''అది నా చెల్లెలైనా సరే! నా భర్తను దానికి పంచను. దాన్ని చంపేస్తాను.''

రోజూ ఏదో గొడవ ఉంటూనే ఉంది. ఒకనాడు మెళ్ళో తాళిబొట్టు తీసి విసిరేసింది. ''దీనికేమిటి విలువ?'' అంటూ.

మరొకనాడు ''నేను కాలవలో దూకుతా''

ఇంకొకనాడు ''పిల్లలికి ఇంత ఎండ్రిన్ ఇచ్చి నేనింత తాగి ఛస్తాను. నీవెళ్ళి ఆ రంకులాడితోనే ఉండు''

''నేను కూడా నీకులాగ మరెవడినన్నా నా ఆనందంకోసం చూసుకోలేనా?''

''నీలాటి మోసగాడితో నేను బ్రతకను. నాకు విడాకు లిచ్చేయి.''

ఎంతకు తెగించింది పార్వతి! ఇన్ని సంవత్సరాలుగా పార్వతిని ఎంత ప్రేమగా చూశాడు రాజు? తన ఆనందంకోసం తన చెల్లెలి దీనావస్థను చూసి పార్వతి ఈ మాత్రం త్యాగం చేయలేదా! పార్వతి మనస్తత్వం అర్థంగాలేదు రాజుకి.

మరెంత మందితో చెప్పిందో! తండ్రితో కూడ చెప్పేసింది. చెల్లెలి నిర్వాకమంతా.

తండ్రి రాధని మందలించాడు. రాధ రాకపోకలు ఆగిపోయాయి. రాధ ''బావతో నాకెటువంటి సంబంధం లేదు''ని నలుగురిలో అబద్ధమాడింది.

* * * *

రాజుకి రాత్రంతా కలత నిద్రలో ఉండి తెల్లారి మెలుకువ వచ్చేసరికి 7 గం. అయింది. అరగంటలో తయారయి బైటగేటు దగ్గర కొచ్చేసరికి పార్వతి మంచి చీరకట్టుకొని రోడ్డుమీద వచ్చే పోయే వాళ్ళని చూస్తూ నించొంది. చప్పుడు చేయకుండా వెనుక నించున్నాడు రాజు.

పార్వతి ఏనాడూ ఇలా పది సెకండ్లు రోడ్డువైపు చూసి ఎరుగదురాజు. అరగంటపైగా అలానే చూసింది. ఉలిక్కిపడి వెనక్కు తిరిగిన పార్వతి ''రిక్షా కోసం చూస్తున్నాను! బజారు వెళ్ళాలి'' అంది.

''నేను కూడా నీకులాగ మరెవడినన్నా నా ఆనందం కోసం చూసుకోలేనా... ... నాకు విడాకులిచ్చేయి'' పార్వతి మాటలు బుర్రలో సమ్మెట పోట్లని పెంచాయి.

''ఎంతకు తెగించింది పార్వతి? ఇప్పుడు విడాకులు కావాలా! భరణం కావాలా! కోర్టులోనే తేల్చుకుంటాను.'' కోపాన్ని అణుచుకుంటూ మాట్లాడకుండా కోర్టుకి స్కూటరుమీద వచ్చేశాడు రాజు.

పార్వతి కోర్టులో ఎక్కడైనా కనబడుతుందా! అని వెతికాడు. ఎక్కడా కనబడలేదు.

10 గంటలకల్లా కప్పగంతుల లక్ష్మీపతిగారు నవ్వుకుంటూ వచ్చారు.

ఎంతలోకువైపోయాను లోకం దృష్టిలో అనుకున్నాడు రాజు.

"ఈ గొడవకి పరిష్కారం ఏమిటి సార్?"

"మిమ్మల్ని పెళ్ళి చేసుకోకుండానే మిమ్మల్ని విడాకుల భరణం అడుగుతుంది."

"అదేమిటి! నాకు పెళ్ళయింది. పది సంవత్సరాలైంది. ఇద్దరు పిల్లలు కూడా సార్."

"మీ ఆవిడ గాదయా బాబూ! మీ మీద కేసు వేసింది."

"మరి"

'మీరు పాటి మీద ఇల్లు కొన్నారా? ఎవరి దగ్గర?"

"కంభపాటి శాంతకుమారి అమ్మింది"

"ఆవిడకు భర్త ఉన్నాడా?"

"లేడు! పది సంవత్సరాల క్రితం చనిపోతే మిగిలిన ఆస్తితో ఈ ఇల్లుకూడా ఆవిడకు వచ్చింది."

"ఆవిడకు పిల్లలెంతమంది?"

"ఒక్కడే కొడుకు. సూర్యారావు. జులాయిగా తిరుగుతాడంటారు."

"ఆవిడకు పెళ్ళైందా?"

"అయినట్లుంది! నాకు తెలియదు."

"అతనికి పెళ్ళయింది. రెండు నెలలు ఆవిడతో కాపురం చేసి విడిపోయారు. ఆవిడ మీ మీద భరణం కోసం కేసు వేసింది."

"ఇదేమిటి ఆవిడకూ నాకూ సంబంధం ఏమిటి? భరణం కావలిస్తే ఆవిడ భర్తమీద కేసువేసుకోంటుంది. నా మీదేమిటి?"

"మీరు కొనుక్కున్న ఇంట్లో ఆవిడకు భాగం వస్తుందని"

"ప్లీడరు గారూ! ఆ కుర్రాడికి ఈ ఆస్తిలో భాగం ఏమీ లేదు. ఎనిమిదేళ్ళ క్రితం తల్లి దగ్గర నలభైవేలు తీసుకొని, హక్కు విడుదల పత్రాలు వ్రాసు కున్నారు. ఆ పత్రాలు జాగ్రత్త కోసం నా దగ్గరే పెట్టుకొన్నాడు. అతనికి ఈ ఆస్తితో సంబంధం లేదు. అతని భార్యకి అంతకంటే హక్కు లేదు.

"మరింకా మాట్లాడతారేమిటండి? ఆ కాగితాలు ఇల్లు రిజిస్ట్రేషను కాగితాలు నాకు వెంటనే పంపండి! ఈ రోజు వాయిదా అడుగుతా."

"ఆ సాయంత్రమే ఆ కాగితాన్ని ప్లీడరుగారికి అందజేశాడు రాజు.

వారం రోజుల తరువాత వాయిదాలో కోర్టులో గుమస్తా మళ్ళీ "ఓ.యస్ ఫోర్ బై త్రి వాట్ సిక్స్, సెవెంటీ సిక్స్ డి టూ ఫర్ ట్రయల్." కె.యల్.పి. జె.ఎన్.ఎమ్" అరిచాడు.

బంట్రోతు ముమ్మారు పిలిచాడు. సూర్యారావు భార్య బోనెక్కింది. ప్రమాణం అయ్యాక, ప్లీడరు లక్ష్మీపతి ఆవిడను ప్రశ్నించారు.

"మీ పేరు?"

"కంభంపాటి సుజాత"

"............రాజు మీకు తెలుసా?

'తెలుసు'

'ఎలాగ?'

'వారి మెడికల్ షాప్‌లో మందులు కొనుక్కునేదాన్ని.

మీకు భరణం కేసు ఉంది. ఆ ఇల్లు మీద మీకు హక్కు ఉంది" అని ఆయనకు చెప్పారా?"

'చెప్పానండీ'

'ఎప్పుడు?'

'మందులు కొనుక్కునే టప్పుడు.'

"ఇదేమిటి మందులు కొనుక్కునేటప్పుడు వాకెప్పుడు చెప్పింది? అబద్ధం! అంతరంగిక విషయాలు ఎంతో పరిచయముంటే తప్పితే ఎలా మాట్లాడుతారు? ఈ పిల్లెవరో నాకు తెలియనే తెలియదు." గొణుక్కున్నాడు రాజు.

"ఈ ఆస్తి కొనుక్కునేటప్పుడు ముందుగాని, అప్పుడు గాని, తరువాత గాని ఆయనకు నోటీసిప్పించారా?"

'లేదు.'

"మీ భర్త తన తల్లికి ఎ షెడ్యూలు ఆస్తి హక్కు విడుదల పత్రం ఎనిమిది సంవత్సరాల క్రితం నలభైవేలు తీసుకొని వ్రాసిచ్చారు. మీకు తెలుసా?"

'నాకు తెలియదు.'

ఇదే పంథాలో తండ్రిని, రాజుని కూడ బోనెక్కించి ప్లీడర్లిద్దరూ ప్రశ్నల వర్షాన్ని కురిపించారు.

ప్లీడరు లక్ష్మీపతి...

"రాజు సరైన కిమ్మత్తిచ్చి 'ఎ' షెడ్యూలు ఆస్తిని కొనుక్కున్నాడు. ఎంతో ఖర్చుచేసి బాగు చేయించుకున్నాడు. నాల్గు సంవత్సరాలైంది. నలభైవేలు తీసుకొని హక్కువిడుదల పత్రాలు డి వన్ సూర్యారావు తల్లికి వ్రాసి ఇచ్చారు. అతనికి 'ఎ' షెడ్యూలు ఆస్తిమీద హక్కులేదు. భరణం అడుగుతున్న అతని భార్యకి కూడ ఆ ఆస్తి మీద హక్కులేదు. రాజు భరణం ఇవ్వాల్సిన అవసరం లేదు. రాజు భరణం ఇవ్వాల్సిన అవసరం లేదు." గట్టిగా వాదించాడు.

ప్రత్యర్థి వాదించేందుకు సరైన వాదనే లేకపోయింది.

వారం రోజుల తరువాత జడ్జిగారు "డి టూ రాజుకి, సుజాతకి భరణం అవసరం లేదని, డి వన్ సూర్యారావు ఇంకా ఆస్తులున్నందున అతని భార్యకి వాటిలో భరణం ఏర్పాటు చేయాలని" తీర్పు చెప్పారు.

రాజు మనసు కుదుట బడ్డది.

పార్వతి తన చెల్లెలు రాధని మాత్రం ఆ తరువాత ఏనాడూ రాజుకి కనబడకుండా చేయగలిగింది. ఆడదానికి ఆడదే శత్రువు.

రాధ తండ్రి అనవాయితీ లేక పోయినా మరొక 'భార్యను పోగొట్టుకున్న' వ్యక్తికిచ్చి రాధ పెళ్ళి జరిపించాడు.

పార్వతి శాంతించింది.

ఆ తరువాత పార్వతికి రాజుకి ఇటువంటి సమస్యలు రాలేదు. పార్వతి విడాకులు అన్నమాట ఎప్పుడూ ఎత్తలేదు.

* * * * (ఈ కథలోని పాత్రలు, పేర్లు కల్పితాలు, కథ వాస్తవం)

□□



## ○ పికాసో శిష్యురాలు ○

ప్రముఖ చిత్రకారుడు 'పికాసో' ప్రభావం కొన్ని వందల ఏళ్ళు అయినా అంతం కాదు. అలాగే ఒక దేశంలో బందీగా కూడా ఉండదు... అనే దానికి నిదర్శనం చైనాకి చెందిన ఇరవై మూడేళ్ళ 'షేరీ మూ'కి పేయింటింగ్స్‌లో పికాసో అనుకరణ కనిపిస్తుంది. ఆమె స్వయంగా పికాసో అభిమానినని, ఏకలవ్యుడిగా తను పికాసో శిష్యురాలినని చెప్పుకుంటుంది. షేరీ మూకి ఫొటోగ్రఫీలో కూడా మంచి ప్రావీణ్యం ఉంది. కళ అనేది మనసులోంచి పుట్టుకొస్తుంది. ఒకరు నేర్పితే కృషి వల్ల మాత్రమే వస్తుందని చెపుతుంది షేరీ మూ!



తప్పు

"ఏరా! రవి నీకంటే చిన్నవాడు కదా! వాడివి కొట్టటం తప్పుకదా" అడిగాడు టీచర్

"మరి, మీరు మమ్మల్ని కొట్టటం తప్పు కాదా!" ఎదురు ప్రశ్న వేశాడు గోపి